క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్ సీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ క్యాలెండర్‌ను బుధవారం జంగారెడ్డిగూడెంలో ఆవిష్కరించారు. మండలంలోని తాడువాయి గ్రామ సొసైటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణతో రూపొందించిన ఈ క్యాలెండర్‌ను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకుల చిత్రాలతో క్యాలెండర్‌ను రూపొందించినట్లు సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్‌లు అయినాల వెంకట రమణమూర్తి, సంకు సురేష్, వైసీపీ నాయకులు కేంశెట్టి మల్లిబాబు, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, నేట్రు గణేష్, డి.రాజేష్ పాల్గొన్నారు.

దేవదాయ షాపుల లీజులకు టెండర్ల ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని దేవదాయ శాఖ పరిధిలోని అన్న, వస్త్ర, వైద్య, విద్యా దాన సమాజానికి చెందిన షాపుల లీజు నిమిత్తం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ కార్యనిర్వహణాధికారి సీహెచ్‌వీ నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు స్థానిక కుండీ సెంటర్‌లో ఒక షాపు, మెయిన్ బజారులో ఒక షాపుకు లీజు హక్కులు పొందేందుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 27న ఉదయం 11 గంటలకు తమ సమాజం కార్యాలయంలో నిర్వహించే టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ షాపులను మూడేళ్ల కాలానికి లీజు హక్కు కల్పిస్తామని, వేలంలో పాల్గొనే వారు తొలుత రూ.10 వేలు ధరావతు చెల్లించాలని తెలిపారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏలూరు రూరల్: తంగెళ్లమూడి ఎన్‌జీ సుందరమ్మ మెమోరియల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం నిర్వహించనున్నట్టు పూర్వ విద్యార్థి ఎండీ అక్రమ్ తెలిపారు. తంగెళ్లమూడి కబడ్డీగూడెం అంబేడ్కర్ బొమ్మరోడ్డు చివర బట్టల వర్తక సంఘం భవనంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో 1984 నుంచి 89 వరకు పాఠశాలలో చదువుకున్న హైకోర్టు న్యాయవాది బి.అశోక్‌కుమార్, కానిస్టేబుల్ రేవులగడ్డ ఏసుపాదం, సయ్యద్ జిలానీ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

వందే భారత్ రైలుకు ఏలూరులో హాల్ట్ కల్పించాలి

ఏలూరు(మెట్రో): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతోన్న వందే భారత్ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మార్గంలో ఏర్పాటుచేయడం హర్షణీయమని రాష్ట్ర ఎన్‌జీఓ నాయకులు ఆర్ఎస్ హరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో హాల్ట్ కల్పించేలా ఎంపీ కోటగిరి శ్రీధర్ కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి

గణపవరం: బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, తమ పిల్లలను బడికి పంపడంలో తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఎల్ఎస్ కోఆర్డినేటర్ డా.రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఆయన గణవవరం మండలంలో పర్యటించి బడిబయట ఉన్న పిల్లలు, డ్రాపవుట్స్ పిల్లలపై ఆరా తీశారు. ఆయా పాఠశాలలను తనిఖీ చేసి బడికిరాని పిల్లల వివరాలను తెలుసుకున్నారు. గణపవరంలోని బస్టాండు, సంతమార్కెట్, బొబ్బిలివంతెన తదితర ప్రాంతాలలో నివసిస్తున్న వలస కుటుంబాలను కలిసి వారి పిల్లలను బడిలో చేర్చాలని అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అమ్మఒడి పథకం, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర పథకాలను గూర్చి వివరించారు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వారికి తెలియచేసి పిల్లలను బడికి పంపడానికి తల్లిదండ్రులను ఒప్పించారు. ఎంఈవో పుచ్చల శేషు, ఉపాధ్యాయులు ఏఆర్‌కే కుమార్, ఎంఈవో కార్యాలయ సిబ్బంది శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వరి పంటపై తెగుళ్లు నివారించాలి

భీమడోలు : దాళ్వా పొలాల్లో సల్ఫర్ గాయం సమస్య నివారణకు రైతులు వ్యవసాయశాఖ సూచనలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏలూరు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.ఫణికుమార్ కోరారు. మండలంలోని పోలసానిపల్లి, దుద్దేపూడి గ్రామాల్లోని పంట పొలాలను ఏవో ఎస్‌పీపీ ఉషారాణితో కలిసి ఆయన సందర్శించారు. కుళ్లిన దుబ్బులు, చేలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. సార్వా, దాళ్వా పంటకు మధ్య తక్కువ సమయంలో వరి నాట్లు వేయడం, సరిగ్గా దమ్ము చేయకపోవడంతో మోడులన్నీ సరిగ్గా కుళ్లకపోవడం వల్ల గ్యాస్ ఏర్పడి బుడగలు వస్తుంటాయని, నిర్లక్ష్యం చేస్తే వేరు వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని సల్ఫర్ గాయం సమస్య ఏర్పడిందని రైతులకు ఆయన వివరించారు. వెంటనే పొలాల్లోని వెంట్రుక వాసి వరకు నీరు ఉంచి మిగిలిన నీటిని బయటకు తీసి వేయాలని సూచించారు. ఈ తరుణంలో సల్ఫర్ ఎరువులను వాడవద్దని కోరారు.

పేదల ఆనందమే లక్ష్యంగా పథకాల అమలు

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ



వేలేరుపాడులో కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

వేలేరుపాడు: పేద ప్రజల ఆనందమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. బుధవారం వేలేరుపాడు మండలం కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు జగనన్న ప్రభుత్వ హయాంలో తెల్లవారక ముందే లబ్ధిదారుల ఇండ్ల తలుపులు తట్టి వలంటీర్లు పింఛన్లు ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు అవ్వ,తాతలకు రూ.2,750 పింఛను అందిస్తున్నామన్నారు. మరికొద్దిరోజుల్లో రూ.3వేలు పింఛను అందించనున్నారని తెలిపారు.

కొత్త పింఛన్ల పంపిణీ

వేలేరుపాడు మండలంలో మొత్తం 3,163 పింఛన్లు ఉండగా, కొత్తగా మంజూరైన 82 పింఛన్లు ఎమ్మెల్యే బాలరాజు పంపిణీ చేశారు. తహసీల్దార్ కె. చల్లన్నదొర, ఎంపీడీఎఓ వేణుగోపాల్‌రెడ్డి, కుక్కునూరు సీఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు, ఎంపీపీ కెచ్చెల లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ మేడవరపు నాగశ్రీ, కేసగాని వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీటీసీ కొమ్మ్రరాజు రాంబాబు, సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, లక్ష్మణ్, వైసీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, మండల వ్యవసాయశాఖ చైర్మన్ కామినేని వెంకటేశ్వరావు, గుద్దేటి భాస్కర్, మెండెం కుమార్, మేడవరపు బుచ్చిబాబు, బద్దె ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆటల పోటీలతో క్రీడా నైపుణ్యం వృద్ధి

వేలేరుపాడు: ఆటల పోటీల ద్వారా యువకుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం ఇక్కడి పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వాలీబాల్ పోటీల బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఏజెన్సీలో యువకులు కోడి పందేలకు వెళ్లకుండా సంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన మద్దిగట్ల టీమ్‌కు మొదటి బహుమతి రూ. 10,116, రెండో స్థానంలో నిలిచిన మల్లారం టీమ్‌కు రూ.5,116 షీల్డ్‌లను ఎమ్మెల్యే అందజేశారు. కుక్కునూరు సీఐ సత్యనారాయణ, వేలేరుపాడు ఎస్సై శ్రీనివాసరావు, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ వాళ్ళ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ కేసగాని వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, ఎంపీటీసీ కొమ్మ్రరాజు రాంబాబు, సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, లక్ష్మణ్, వైసీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, మండల వ్యవసాయశాఖ చైర్మన్ కామినేని వెంకటేశ్వరావు, గుద్దేటి భాస్కర్, మెండెం కుమార్, మేడవరపు బుచ్చిబాబు, బద్దె ప్రేమ్‌కుమార్, ఆరిఫ్ పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

కుక్కునూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన కొత్తగా మంజూరైన పింఛన్లను, పోలవరం నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. వలంటీర్లు, కొత్తగా నియమించిన సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వలంటీర్లు నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అర్హులైతే చాలు పథకాలు మంజూరు చేస్తున్నామని ఆయన అన్నారు. ఒక్క పోలవరం నియోజకవర్గంలోనే నవరత్నాల రూపంలో రూ.1,200 కోట్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపంలో అందాయన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, సర్పంచ్ రావు మీనా, వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ గంగుల రమణారెడ్డి, తెలికుల గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ సర్వా శ్రీదేవి, ఎంపీటీసీ కుండా సూర్యనారాయణ, రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు, బట్టు వీరబాబు, రాయి సత్యనారాయణ, చేకూరి సూర్యనారాయణరాజు, పరవా రామిరెడ్డి, కోటగిరి నళినిప్రవార్, ఎల్లంకి లక్ష్మణ్‌రావు, పోలగాని వెంకట్రావు, ఆచంట మాధవరావు, సర్వా శ్రీహరి,పెద్దిపల్లి రామయ్య,గుమ్మల సత్యనారాయణ,రాయి రవి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు

పోలవరం రూరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సంక్రాంతి సంబరాల వేడుకలను నిర్వహించారు. హరిదాసు కీర్తలను, భోగిమంటలు, గాలిపటాల సందడి, ఎడ్లబండ్లు, పాలు పొంగిళ్లు, రంగవల్లులు, సంక్రాంతి ముగ్గులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, గూటాల సర్పంచ్ ఎస్.ప్రసాద్, విద్యాకమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు రాఘవన్ పాల్గొన్నారు.

కొత్తపట్టిసీమలో సంక్రాంతి వేడుకలు

పోలవరం రూరల్: పోలవరం మండలం కొత్తపట్టిసీమలో సంక్రాంతి సంబరాల నేపథ్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. భోగిమంట వేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఎంపీటీసీ వలవల వరలక్ష్మి, ఉపసర్పంచ్ రంభ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు అడ్డగర్ల సాయిబాబ, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసబాబు, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం, ఏపీఎం బి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

జంగారెడ్డిగూడెం: విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని, సాంప్రదాయ క్రీడలను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత నేటి యువత, విద్యార్థులపై ఉందని డీఎస్పీ కేవీ సత్యనారాయణ, తహసీల్దార్ స్లీవజోజి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం జెడ్పీ బాలికల హైస్కూల్లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 64 మంది విద్యార్థినులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి రూ. 5వేలు కె.లావణ్య, రెండో బహుమతి రూ. 3వేలు యు.బాలసాయిశ్రీ, మూడవ బహుమతి రూ. 2వేలు నాగ వైష్ణవి గెలుకోగా, 20మంది విద్యార్థినులకు కన్సోలేషన్ బహుమతులను డీఎస్పీ చేతుల మీదుగా అందజేసినట్లు ఎస్సై ఎం.సాగర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను భావి తరాలకు అందిద్దాం

కొయ్యలగూడెం: పండుగ సంప్రదాయాలను, సంస్కృతిని భావితరాల వారికి అందించాల్సిన ఆవశ్యకత నేటి తరంపై ఉందని ఎస్సై జీజే విష్ణువర్ధన్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం వడ్డీల పేటలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివంగత మంతెన సూర్యవతి జ్ఞాపకార్థం పోటీలు నిర్వహించగా 90 మంది ఔత్సాహిక యువతులు, మహిళలు సంప్రదాయ, సందేశాత్మక, ఆదర్శనీయమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. వైఎస్సార్ సీపీ నాయకులు సొసైటీ అధ్యక్షులు అయిన మంతెన సోమరాజు సౌజన్యంతో రూ.25 వేల విలువైన బహుమతులను అతిథులతో కలిసి ఎస్సై విజేతలకు బహూకరించారు. ఎంపీపీ గంజి మాల రామారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, పట్టణ కన్వీనర్ సంకుకొండ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బాజీ, మారిశెట్టి శ్రీను, చిటికెన నాగార్జున, ఏలేటి భాస్కర్, మాడుతోరి శీను, ఎస్ గణేషు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ కేవీ సత్యనారాయణ



కొయ్యలగూడెం వడ్డీల పేటలో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం



కొత్తపట్టిసీమలో రంగవల్లులను పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం



లింగపాలెం మండలం శింగగూడెం హైస్కూల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



చింతలపూడిలో వాలీబాల్ పోటీల్లో విజేత జట్టుతో అధికారులు

లింగపాలెం: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, తహసీల్దార్ ఎంవీ మురళీ కృష్ణ, చింతలపూడి సీఐ మల్లేశ్వరావు అన్నారు. ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న శింగగూడెం హైస్కూల్లో ప్రారంభమైన వాలీబాల్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు తలపడగా సుందరావుపేట జట్టు ప్రథమస్థానం, ధర్మాజీగూడెం జట్టు ద్వితీయ స్థానం, భోగోలు జట్టు తృతీయ స్థానం సాధించాయి. చింతలపూడి సీఐ మల్లేశ్వరరావు, తహసీల్దార్ మురళీకృష్ణ, ధర్మాజీగూడెం ఎస్సై పి చెన్నారావు విజేతలకు నగదు బహుమతి, షీల్డ్‌లు, మెమోంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కోటగిరి ధీరాజ్‌కృష్ణ, కోటగిరి హరీష్, భీమిరెడ్డి ప్రభాకరెడ్డి పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత టి సురేష్ జట్టు

చింతలపూడి: సంక్రాంతి పండుగ సందర్భంగా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. ఫైనల్స్‌లో సుబ్రీంపేట టి సురేష్ టీమ్ బోయగూడెం రామచంద్ర టీమ్‌పై విజయం సాధించి విన్నర్‌గా నిలిచింది. కార్యక్రమానికి తహసీల్దార్ కృష్ణజ్యోతి, నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేస్తామని తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

కామవరపుకోట: సంక్రాంతి నేపథ్యంలో తడికలపూడి పోలీస్ స్టేషన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఇరుజట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కామవరపుకోటకు చెందిన కొత్తూరు పవన్ టీం, వీరభద్ర కాలనీ జోజి టీంలను జాయింట్ విజేతలుగా మ్యాచ్ రిఫరీ సుబ్బారావు ప్రకటించారు. విజేతలకు ఆడమిల్లి ఆక్వా సీడ్స్ కంపెనీ అధినేత ఠాగూర్ వర్మ, రావులపాలెం సీడ్ ఆర్గనైజర్ రాయంకుల సత్యనారాయణలు తరపున తడికలపూడి ఎస్సై కె.వెంకన్న నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కె.వెంకన్న మాట్లాడుతూ ఈపోటీల్లో 14 జట్లు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత ఉపాధ్యక్షులు వీరమల్ల మధు, టీపీఎస్ రాజు, కొవ్వూరు భాగ్యరాజ్, పోలిమెట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన



జంగారెడ్డిగూడెం 1వ వార్డులో పథకాల అమలును వివరిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం: రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పారదర్శక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. ఎన్నికల కోసమే పనిచేసే నాయకులను కాకుండా, ప్రజాసంక్షేమాన్ని కోరుకునే జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎం చేయాలని ఆయన కోరారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం 1వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలిచిన అనంతరం చుట్టపు చూపుగా ప్రజల మధ్యకు వచ్చేవారన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే వారి జాడ తెలుస్తుందని, అటువంటి నాయకులను ఎప్పటికీ దరి చేరనీయవద్దన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడున్నరేళ్లల్లో ప్రజలమధ్యనే ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ఇవన్నీ ప్రజలకు పాలన చేరువ చేసి వారికి పూర్తి సంక్షేమాన్ని అందించేందుకు సీఎం జగన్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలు వైఎస్సార్ సీపీ పాలనపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, కౌన్సిలర్ ముప్పాని రమణ, వైసీపీ పట్టణాధ్యక్షులు పీపీఎస్ చంద్రరావు, నాయకులు బత్తిన చిన్న, మళ్ళిడి బాబి, గురజాల పార్థిసారధి, కౌన్సిలర్‌లు, ప్రకాష్, గెద్దాడ శ్రీను, కంచర్ల విష్ణు, పందిరాజ, తలారి సంజయ్, అమీర్, గంజి వినోద్, పి.త్రిమూర్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలి



లింగపాలెంలో ప్రజావేదిక నిర్వహిస్తున్న దృశ్యం

లింగపాలెం: గ్రామాల్లో ఉపాధి హామీ పనులను అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా చేయించాలని డ్వామా పీడీ డి రాంబాబు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం అధ్యక్షతన 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పంచాయతీరాజ్, సర్వశిక్షా అభియాన్, గ్రామీణ నీటి పారుదల తదితర శాఖల పనులను మండలంలో దాదాపు రూ.31 కోట్లతో చేసిన పనులనుపై పీడీ రాంబాబు, ఏలూరు క్లస్టర్ ఏపీడీ జి సుధాకర్ నిధుల తనిఖీ నిర్వహించారు. ప్రజావేదికకు సంబంధించి తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని కొందరు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. తనిఖీ అనంతరం ఏపీడీ సుధాకర్ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన ఉపాధి పనుల్లో చిన్న మస్టర్ పొరపాట్లు గుర్తించామన్నారు. పంచాయతీల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు చనిపోవడంతో మళ్లీ మొక్కలు నాటాలని సిబ్బందికి ఆదేశించారు. మండల వ్యాప్తంగా రెండు సంవత్సరాలకు సంబంధించి ఉపాధి సిబ్బందికి రూ.96,076 రికవరీ చేయాలని ఏపీడీ ఆదేశించారు. రూ. 18,500 ఫైన్ విధించారు. నూజివీడు క్లస్టర్ ఏపీడీ శ్రీదేవి,డ్వామా విజిలెన్స్ అధికారిణి ఏవీ విజయలక్ష్మి, డ్వామా సిబ్బంది ఆర్ లోకేష్, ఎస్ఆర్పీ కనకారావు, ప్రజాప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

వెండితో చిన్నారికి తులాభారం

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయంలో ఒక చిన్నారికి బుధవారం రాత్రి వెండితో తులాభారం వేశారు. కర్నాటకలోని సిరిగుప్పకు చెందిన వక్కలగడ్డ బాబి పుండరీకాంత్, మౌనిక దంపతులు తమ నెలన్నర వయస్సుగల చిన్నారికి వెండితో తులాభారం వేయగా, 4 కేజీల బరువు తూగింది. అనంతరం వారు వెండిని స్వామివారి హుండీలో వేసి, శ్రీవారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు.

గ్రామాల్లో సంప్రదాయ పోటీలు నిర్వహించాలి

బుట్టాయగూడెం: సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని తహసీల్దార్ ఎస్. శారాశాంతి, ఎస్సై ఎం. జయబాబులు అన్నారు. మండలంలోని కొమ్ముగూడెం, పైదావారిగూడెం గ్రామాల్లో బుధవారం సాయంత్రం కోడిపందేల నిర్వహణపై తీసుకునే చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కలెక్టర్,, ఎస్పీ ఆదేశాల మేరకు కోడిపందేల నిర్వహణ స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. యువత జూదాలకు దూరంగా ఉండాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ ఆటలైన కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు. సర్పంచ్ మడకం రామలక్ష్మి, కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు, వీఆర్‌ఓ ఆశ, గ్రామస్థులు, మహిళా పోలీసులు, జాయింట్ యాక్షన్ టీమ్ పాల్గొన్నారు.

18 నుంచి సీఐటీయూ మహాసభలు

కొయ్యలగూడెం: సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చేయాలి అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సోమయ్య పిలుపునిచ్చారు. బెంగళూరులో జనవరి18, 19, 20 తేదీల్లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బుధవారం సీఐటీయూ మండల కన్వీనర్ శుక్లబోయిన రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో రైస్ మిల్ అండ్ బజార్ జెట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆకుల దుర్గారావు, డి.ధనరాజు, కె.సీతారాముడు, సీహెచ్ సత్యనారాయణ, కె.దుర్గారావు, ముల్లపూడి సురేష్ పాల్గొన్నారు.

లారీ నుంచి మంటలు

బుట్టాయగూడెం: కంకర లోడు లారీలో ఉన్నట్టుండి మంటలు చెలరేగిన ఘటన స్థానిక శివాలయం సమీపంలో బుధవారం సాయంత్రం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గౌరీపట్నం నుంచి తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం వినాయకపురంకు నల్లకంకర లోడు లారీ బుట్టాయగూడెం సమీపం వచ్చే సరికి ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. అయితే ఆ సమయంలో రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్న వాటర్ ట్యాంక్ ఉండడంతో వెనువెంటనే ఆ మంటలను ఆర్పివేశారు. లారీలో బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వచ్చినట్లు డ్రైవర్ తెలిపాడు. సకాలంలో మంటలు ఆర్పడం వల్ల పెనుప్రమాదం తప్పిందని లారీ డ్రైవర్ తెలిపారు.

స్వామి అమ్మవార్లకు నైవేద్యం సమర్పణ

కామవరపుకోట: స్థానిక చౌతన సెంటర్‌లోని సీతా రామ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా 27వ రోజు కూడారై ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని 108 పాత్రలలో పాయసన్నము నింపి శ్రీ కృష్ణ స్వామి గోదాదేవి అమ్మవార్లకు విశేషంగా సారె, నైవేద్యం సమర్పించారు. సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరామచంద్ర వరప్రసాద్, స్వామి అమ్మవార్ల చరిత్ర విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వరూప, మణిశ్రీ, గాయత్రీ, శారద, సత్యవతి, సుధా, పద్మిని, వాసవి, శాంతి, కళ్యాణి, రజిని, సుజాత, లక్ష్మి, అపర్ణ సారే నైవేద్యం సమర్పించిన వారిలో ఉన్నారు.

నూరుశాతం పన్నులు వసూలు చేయండి

టి.నరసాపురం: మార్చి నెలాఖరులోపు పంచాయతీల్లో నూరుశాతం పన్నులు వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని డీపీవో జీవీకే మల్లికార్జున రావు కార్యదర్శులను ఆదేశించారు. పుంతదారిని కొందరు ఆక్రమించారని తెడ్లం గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీపీవో సదరు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలోని పంచాయతీల్లో 40శాతం మాత్రమే పనులు వసూలయ్యాయని తెలిపారు. వెలగపాడు పంచాయతీలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణాలకు స్థలం ఇచ్చిన దాతకు ప్రత్యామ్నాయంగా స్థలం ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్‌టీ స్వామి, ఏపీవో శ్రీనివాస్, పంచయాతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆక్వాజోన్‌పై రైతులకు అవగాహన

గణపవరం : ఆక్వా సాగుచేసే రైతులంతా తమ చెరువులు ఆక్వాజోన్‌లో ఉన్నదీ లేనిదీ పరిశీలించుకుని ఆక్వాజోన్‌లోకి చేర్చడానికి దరఖాస్తు చేసుకోవాలని గణపవరం మత్స్యశాఖ అధికారి గణశ్వరరావు అన్నారు. బుధవారం గణపవరంలో ఆక్వాజోన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఆక్వా జోన్‌లో ఉన్నవారికి ప్రభుత్వం అందించే రాయితీలు వర్తిస్తాయన్నారు. రైతులు తమ చెరువుల సర్వే నబర్లు ఆక్వా జోన్‌లో ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవాలన్నారు. భవిష్యత్తులో చెరువులు తవ్వాలనుకునే రైతులు కూడా తమ పొలాల సర్వే నంబర్లను ఆక్వాజోన్‌లోకి మార్చుకోవాలని, అప్పుడే చెరువుల తవ్వకాలకు అనుమతులు వస్తాయని చెప్పారు. రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలిచ్చారు. మత్స్యశాఖ సహాయకురాలు షర్మిలాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.